సోవియట్ యూనియస్‌లో కమ్యూనిస్ట్ ఉద్యమానికి జరిగిన ద్రోహం

The Betrayal of the Communist Movement in the Soviet Union

గ్రోవర్ ఫర్

అనువాదం:యార్లగడ్డ వెంకట రావు

సోషలిస్ట్ రాజ్యాన్ని నాశనం చేయగల ఏకైక మార్గం బయటి నుండి వచ్చే శత్రు శక్తుల ద్వారానే అని సోవియట్ యూనియస్ పతనం అయ్యేవరకు, కమ్యూనిస్టులు ఎప్పుడూ నమ్మేవారు. ఇప్పుడు ఇది విషాదకరంగా తప్పు అని మనకు తెలుసు. సోవియట్ యూనియస్ లోపలి నుండి వచ్చిన ద్రోహం ద్వారా నాశనం చేయబడింది.

సోవియట్ యూనియస్ పతనానికి గల కారణాలను వెలికితీయడం నేడు మార్క్సిస్టులు, సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్య. ఇదే నా చర్చా అంశం. నేను మిఖాయిల్ గోర్బచేవ్ పాలనతో ప్రారంభిస్తాను.

1985లో గోర్బచేవ్ (CPSU) సోవియట్ యూనియస్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా అధికారంలోకి వచ్చే సమయానికే, సోవియట్ యూనియస్‌లో సోషలిజాన్ని అంతం చేయాలని నిర్ణయించుకున్నాడు. కొంతమందికి ఇది తెలుసు. కాబట్టి గోర్బచేవ్‌కు అత్యంత సన్నిహితుడైన అలెగ్జాండర్ యాకోవ్లెవ్ 2000 సంవత్సరంలో రాసిన ఒక వ్యాసాన్ని ఉటంకిస్తూ నేను ప్రారంభిస్తాను. 1985లో, గోర్బచేవ్ మొదటి కార్యదర్శి అయిన వెంటనే, సోవియట్ యూనియస్ కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ ప్రచార విభాగానికి అధిపతిగా యాకోవ్లెవ్‌ను ఎంచుకున్నాడు. ఆ తర్వాత యాకోవ్లెవ్ కేంద్ర కమిటీ కార్యదర్శి అయ్యాడు, తరువాత పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, తరువాత అధ్యక్షుడికి సీనియర్ సలహాదారుగా మారాడు.

యాకోవ్లెవ్ బ్లాక్ బుక్ ఆఫ్ కమ్యూనిజం పుస్తకం రష్యన్ భాషా ఎడిషన్‌కు ముందుమాట రాశాడు. 1999లో ఫ్రాన్స్‌లో మొదట ప్రచురించబడిన ఈ పుస్తకం అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమానికి వ్యతిరేకంగా అబద్ధాల, అపవాదుల పెద్ద సేకరణ అని ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరికీ తెలుసునని నేను భావిస్తున్నాను. ఇది అనేక భాషలలోకి అనువదించబడింది.

(USSR) సోవియట్ యూనియన్‌లో సోషలిజాన్ని అంతం చేయడానికి జరిగిన కుట్రను యాకోవ్లెవ్ ఈ విధంగా వర్ణించాడు:

20వ మహాసభ తర్వాత, మా సన్నిహితులు, సారూప్యత కలిగిన వ్యక్తులతో కూడిన అత్యంత చిన్న సర్కిల్‌లో, మేము తరచుగా దేశాన్ని, సమాజాన్ని ప్రజాస్వామ్యీకరణ చేయడంలో ఎదురయ్యే సమస్యలను చర్చించాము. దివంగత లెనిన్ "ఆలోచనలను" ప్రచారం చేయడానికి పదేపదే చెప్పడం లాంటి సరళమైన పద్ధతిని మేము ఎంచుకున్నాము. గత శతాబ్దపు మార్క్సిజం నుండి బోల్షివిజం అనే దృగ్విషయాన్ని స్పష్టంగా, క్లుప్తంగా మరియు స్పష్టంగా వేరుచేయడం అవసరం. అందుకే మేము దివంగత లెనిన్ "ప్రతిభ" గురించి, సమిష్టి కృషి ద్వారా, రాజ్య పెట్టుబడిదారీ విధానం ద్వారా లెనిన్ యొక్క "సోషలిజాన్ని నిర్మించడానికి ప్రణాళిక"కి తిరిగి రావాల్సిన అవసరం గురించి అవిశ్రాంతంగా మాట్లాడాము.

ఊహాజనితమైనది కాదు, నిజమైన సంస్కర్తల బృందం (అయితే మౌఖికంగా) ఈ క్రింది ప్రణాళికను అభివృద్ధి చేసింది: లెనిన్‌ని (అధికారంతో) ఉపయోగించుకొని స్టాలిన్‌పై, స్టాలినిజంపై దాడి చేయడానికి. ఆపై, విజయం సాధిస్తే, ప్లెఖానోవ్, సోషల్ డెమోక్రసీల సహాయంతో లెనిన్‌ను ఓడించడానికి, సాధారణంగా విప్లవం అనే ఆలోచనను ఉదారవాదం "నైతిక సోషలిజం"తో ఓడించడానికి ప్రణాళిక.

స్టాలిన్ "వ్యక్తిత్వ ఆరాధన" ను వెల్లడించడం కానీ కృశ్చెవ్ చేసినట్లుగా భావోద్వేగంతో అరచి గీపెట్టి కాదు, కానీ: నేరం స్టాలిన్‌ది మాత్రమే కాదు, వ్యవస్థది కూడా స్పష్టమైన అర్థంతో కొత్తగా మరొక మారు ప్రారంభమైంది.

యాకోవ్లెవ్ ఇలా కొనసాగించాడు:

సోషలిజాన్ని మెరుగుపరచాలనే ప్రయోజనాల వెనుక దాక్కుని, సోవియట్ నిరంకుశ పాలనను గ్లాస్నోస్ట్ మరియు పార్టీ యొక్క నిరంకుశ క్రమశిక్షణ ద్వారా మాత్రమే నాశనం చేయగలం.

గుర్తుంచుకోండి, కమ్యూనిస్ట్ పార్టీకి ప్రచార అధిపతి గానూ, గోర్బచేవ్‌కు కుడి భుజంగానూ ఉంటూ యాకోవ్లెవ్ కమ్యూనిజం గురించి తన అభిప్రాయాన్ని ఈ క్రింది విధంగా వివరించాడు:

దాని చివరి (పెర్షస్‌లో) రూపంలో బోల్షివిజం యొక్క నా నిర్వచనం ఇలా ఉంది:

"రైతులు, (ప్రభువులు) గౌరవనీయులు, వ్యాపారులు, (పరిశ్రమల) వ్యవస్థాపకుల మొత్తం పొర, మతాధికారులు, విద్యావంతులు, మేధావులు భౌతికంగా నాశనం చేయబడ్డప్పుడు, చారిత్రక దృక్కోణంలో, బోల్షివిజం అనేది ఒక సామాజిక పిచ్చి వ్యవస్థ. ఇది ల్వోవ్ నుండి మగడాస్ వరకు, నోరిల్స్క్ నుండి కుష్కా వరకు సామూహిక సమాధులను తవ్విన "చరిత్ర ద్రోహి". ఇది అన్ని రకాల అణచివేతల ఆధారంగా మనిషిని దోపిడీ చేయడం మరియు పర్యావరణ విధ్వంసం చేయడం. ఇవి, నీచత్వాన్ని దాచిపెట్టే, సైద్ధాంతిక మతోన్మాదం మాటున, క్రూరత్వంతో బలవంతంగా అమలు జరిపిన మానవ వ్యతిరేక సూత్రాలు. ఇది దాదాపు మొత్తం ప్రపంచాన్ని పేల్చివేసే భయంకరమైన శక్తివంతమైన మందుపాతర.

తాత్విక దృక్కోణం నుండిచూస్తే, ఇది వస్తుగత ప్రక్రియల యొక్క ఆత్మాశ్రయ నిరోధం, సామాజిక వైరుధ్యాల సారాంశాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం. ఇది సామాజిక స్వీయ-అభిమానం పరంగా ఆలోచించడం, ప్రత్యర్థిపై ప్రతిస్పందించే తిరస్కరణ. ఇది పిడివాదపు మహా భారం (megaton load of dogmatism), సత్యం పట్ల వినియోగదారుడి వివేకవంతమైన వైఖరికి చెందిన మధ్యంతర మరియు తుది ఫలితం.

ఆర్థిక దృక్కోణం నుండి, విలువ నియమాన్ని స్వచ్ఛందంగా తిరస్కరించడం; ఉత్పాదక శక్తుల అరాచకం, ఉత్పాదక సంబంధాల అధికారిక నిరంకుశత్వం; శాస్త్రీయ, సాంకేతిక వెనుకబాటుతనాన్ని కాపాడటం; స్తబ్దత పెరుగుదల కారణంగా గరిష్ట ఖర్చులతో ఇది కనిష్ట తుది ఫలితం. ఇది ప్రజలను "పళ్ళ చక్రంగా"గా మార్చే, సమం చేసే సార్వత్రిక మార్గంగా, బహుశా ఏకైక మార్గం.

అంతర్జాతీయంగా, ఇది జర్మన్ నాజీయిజం, ఇటాలియన్ ఫాసిజం, స్పానిష్ ఫ్రాంకోయిజం మరియు పోల్-పోటిజంతో సమానమైన దృగ్విషయం. ఆధునిక నియంతృత్వ పాలనలలో, ప్రతిదానికీ దాని స్వంత లక్షణాలు ఉన్నాయి, కానీ సారాంశం అలాగే ఉంటుంది.

సోషలిజాన్ని ద్వేషించే - కమ్యూనిజం గురించి ఇక చెప్పనవసరం లేదు - దానిని నాజీయిజంతో, ఫాసిజంతో సమానం చేసే వ్యక్తి, సోవియట్ యూనియన్‌లో రెండవ అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా, (CPSU) సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రచార అధిపతిగా ఎలా మారగలడు అని మనల్ని మనం ఇలా ప్రశ్నించుకోవాలి?

సోవియట్ యూనియన్‌ను అణగదొక్కడానికి తాను,తన సహ కుట్రదారులు ఉపయోగించిన పద్ధతిని యాకోవ్లెవ్ ఎలా వివరిస్తున్నాడో ఈ దిగువన ఉంది.

‘సోషలిజాన్ని మెరుగుపరచాలనే ప్రయోజనాల వెనుక దాక్కుని’, సోవియట్ నిరంకుశ పాలనను గ్లాస్నోస్ట్ మరియు పార్టీ యొక్క నిరంకుశ క్రమశిక్షణ ద్వారా మాత్రమే నాశనం చేయగలం... వెనక్కి తిరిగి చూసుకుంటే, నిరంకుశత్వ వ్యవస్థకు వ్యతిరేకంగా నిరంకుశత్వ విధానాలను ఉపయోగించడం అనే తెలివైన కానీ చాలా సరళమైన వ్యూహం పనిచేసిందని నేను గర్వంగా చెప్పగలను. మాకు రాజకీయ పోరాటానికి వేరే మార్గం లేదు. బోల్షివిజం ఏదైనా ప్రజాస్వామ్య సంస్కరణలను, ఏదైనా భిన్నాభిప్రాయాన్ని పూర్తిగా తిరస్కరించింది.

ఉదాహరణకు, 1987-1988లో, పాక్షికంగా 1989లో నా రచనలలో, ప్రసంగాలలో మార్క్స్ నుండి, ముఖ్యంగా లెనిన్ నుండి ఉల్లేఖనాలతో దట్టంగా నిండిపోయాయి.

అదృష్టవశాత్తూ, లెనిస్‌లో దాదాపు ఏ ప్రాథమిక సమస్యపైనైనా మీకు కావలసినన్ని పరస్పర విరుద్ధమైన ప్రకటనలను ఇచ్చింది మీరు చూస్తారు.

ఈ వ్యాసాన్ని మీరందరూ అధ్యయనం చేయాలని నేను సిఫార్సు చేస్తున్నాను. నేను దీనిని ఆంగ్లంలోకి అనువదించాను. దీనిని చైనీస్ అకాడమీ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ మా వీక్సియస్ కూడా చైనీస్ భాష లోకి అనువదించాడు.

గోర్బచేవ్ తర్వాత యాకోవ్లెవ్ లాంటి మతోన్మాద కమ్యూనిస్ట్ వ్యతిరేకిని (CPSU) సోవియట్ యూనియస్ కమ్యూనిస్టు పార్టీలో అత్యంత ముఖ్యమైన పదవికి ఎలా నియమించగలరు? ఇదంతా ఫిబ్రవరి 25, 1956న 20 వ పార్టీ మహాసభకు నికితా కృశ్చెవ్ చేసిన అపఖ్యాతి పాలైన "రహస్య ప్రసంగం"తో (అక్షరాలా, రష్యస్‌లో, "క్లోజ్డ్ స్పీచ్") ప్రారంభమైందని ఆయన అంటున్నాడు. యాకోవ్లెవ్ ఇలా రాశాడని గుర్తుంచుకోండి:

20వ మహాసభ తర్వాత, మా సన్నిహితులు, సారూప్యత కలిగిన వ్యక్తులతో కూడిన అత్యంత చిన్న సర్కిల్‌లో, మేము తరచుగా దేశాన్ని, సమాజాన్ని ప్రజాస్వామ్యీకరణ చేయడంలో ఎదురయ్యే సమస్యలను చర్చించాము.... ఊహాజనితమైనది కాని నిజమైన సంస్కర్తల బృందం (మౌఖికంగా, వాస్తవానికి) ఈ క్రింది ప్రణాళికను అభివృద్ధి చేసింది: లెనిస్ (రచనలను) ఉపయోగించి స్టాలిస్‌పై, స్టాలినిజంపై దాడి చేయడం. ఆపై, విజయం సాధిస్తే, ప్లెఖానోవ్ మరియు సోషల్ డెమోక్రసీని ఉపయోగించి లెనిస్‌ను ఓడించడం, సాధారణంగా ఉదారవాదంతో, "నైతిక సోషలిజం"తో విప్లవం యొక్క ఆలోచనను ఓడించడం.

తాను నాయకులలో ఒకడిగా ఉన్న ఒక సమూహం చేస్తున్న కుట్ర కృశ్చెవ్ "రహస్య ప్రసంగం"తో ప్రారంభమైందని యాకోవ్లెవ్ చెప్పాడు. కృశ్చెవ్ ప్రసంగం జోసెఫ్ స్టాలిస్ పై చేసిన విస్తృత దాడి.

కృశ్చెవ్ అబద్ధం చెబుతున్నాడని నేడు మనకు తెలుసు. 2008లో నేను మాస్కోలో రష్యస్ భాషలో ఒక పుస్తకాన్ని ప్రచురించాను, అందులో కృశ్చెవ్ ప్రసంగంలో స్టాలిస్ లేదా లావ్రేంటి బెరియా చేసిన ప్రతి నేరం లేదా దుష్ప్రవర్తన ఆరోపణ నిరూపితంగా, స్పష్టంగా,

అబద్ధమని నేను నిరూపించాను. ఈ ప్రసంగంలో కృశ్చెవ్ స్టాలిస్, బెరియాలపై చేసిన 61 ఆరోపణలను గుర్తించడం ద్వారా నేను ప్రారంభించాను. 2008 నాటికి అందుబాటులో ఉన్న మాజీ సోవియట్ ఆర్కైవ్‌ల నుండి పత్రాలను ఉపయోగించి, కృశ్చెవ్ చేసిన ఈ 61 ఆరోపణలలో కనీసం 40 ఉద్దేశపూర్వక అబద్ధాలని నేను చూపించాను.(ఈ పుస్తకం తెలుగులో "కృశ్చెవ్ అసత్యాలు" పేరుతో ప్రచురిచితం అయ్యింది. దాదాపు 500 పేజీల ఈ పుస్తకాన్ని కేవలం 150 రూపాయలకు నవ శకం ప్రచురణలు అందిస్తున్నది. కావలసిన వారు ఈ వ్యాసం అనువాదకుని సంప్రదించగలరు)

2011లో నా పుస్తకం ఇంగ్లీషులో 'కృశ్చెవ్ లైడ్' అనే పేరుతో ప్రచురించబడింది. అప్పటి నుండి ఇది చైనీస్, ఫ్రెంచ్, జర్మన్, ఇటాలియన్ మరియు చెక్ వంటి డజనుకు పైగా భాషలలో ప్రచురించబడింది.

కృశ్చెవ్ స్టాలిస్ గురించి, అతని "నేరాల" గురించి అబద్ధం చెప్పడం తప్ప మరేమీ చేయలేదని చెప్పడం వల్ల కలిగే చిక్కులు చాలా లోతైనవి. అవి కూడా పెద్దగా అన్వేషించబడలేదు. ఒక విషయం ఏమిటంటే, స్టాలిస్ ఎటువంటి నేరాలు చేయలేదని ఇది బలంగా సూచిస్తుంది! ఎందుకంటే స్టాలిస్ నిజంగా ఒక్క నిజమైన నేరమైనా చేసి ఉంటే, కృశ్చెవ్ తన ప్రసంగంలో తన అబద్ధాలన్నింటితో పాటు దానిని ఎందుకు చేర్చలేదు?

1991లో సోవియట్ యూనియస్ శకం ముగిసినప్పటి నుండి, మాజీ సోవియట్ ఆర్కైవ్‌ల నుండి అపారమైన సంఖ్యలో పత్రాలు పరిశోధకులకు అందుబాటులో ఉన్నాయి. వాటిలో 1936, 1937, 1938లలో జరిగిన మూడు బహిరంగ మాస్కో విచారణలలోని నిందితుల గురించి, అలాగే స్టాలిస్ కాలంలో అరెస్టు చేయబడిన, దోషులుగా నిర్ధారించబడిన, మరణశిక్ష లేదా జైలు శిక్ష విధించబడిన అనేక మంది వ్యక్తుల గురించి ఆధారాలు ఉన్న అనేక పత్రాలు ఉన్నాయి.

ఈ పత్రాలు ఏమి చూపిస్తున్నాయంటే: కృశ్చెవ్ , అతని మనుషులు, తరువాత గోర్బచేవ్, యాకోవ్లెవ్ ,వారి మనుషులు, స్టాలిస్ గురించి, సాధారణంగా స్టాలిస్ కాలం గురించి అబద్ధాలు చెప్పారు, తప్పుగా చూపించారు.

ఇప్పుడు మనం కృశ్చెవ్‌తో ప్రారంభిద్దాం. ఫిబ్రవరి 25, 1956న ఆయన చేసిన "రహస్య ప్రసంగం" తర్వాత, స్టాలిన్ కాలంలో విచారణకు గురై, దోషులుగా నిర్ధారించబడి, ఉరితీయబడిన అనేక మంది పార్టీ సభ్యులకు, ప్రధానంగా నాయకులకు "పునరావాసం" కల్పించారు.

"పునరావాసం" అంటే ఏమిటి? ఇది మోసం చేయడానికి ఉద్దేశించిన నిజాయితీ లేని పదం. ఒక వ్యక్తికి "పునరావాసం" కల్పించబడితే, ఆ వ్యక్తి దోషిగా నిర్ధారించబడిన నేరానికి పాల్పడలేదని భావించడానికి మనం ప్రోత్సహించబడ్డాము - తప్పుదారి పట్టించబడ్డాము. అయితే, ఇది అస్సలు నిజం కాదు.

1980ల నాటికే కమ్యూనిస్ట్ వ్యతిరేక పండితులు "పునరావాసం" అనేది పూర్తిగా రాజకీయ చర్య అని, దానికి చట్టపరమైన అపరాధం లేదా అమాయకత్వంతో సంబంధం లేదని తేల్చారు. తన జర్మన్ భాషా పుస్తకం బుఖారిన్స్ రిహాబిలిటీయరంగ్‌లో మార్క్ జంగే ఇలా వ్రాశాడు:

... సోవియట్ యూనియన్‌లో పునరావాసం అనేది ఒక ఏకపక్ష రాజకీయ-పరిపాలనా చర్య, ఇది ప్రధానంగా చర్యల యొక్క రాజకీయ ప్రయోజనం ద్వారా నిర్ణయించబడింది మరియు క్రిమినల్ చట్టం ప్రకారం సరైనది కాదు. (266)

ప్రస్తుతం మన దగ్గర ఉన్న భారీ సాక్ష్యాల ద్వారా ఇది పూర్తిగా ధృవీకరించబడింది. ఉదాహరణకు, మాస్కో విచారణలలో ఒకదానిలో నిందితుడిగా ఉన్న వ్యక్తికి "పునరావాసం" కల్పించబడింది అంటే ఆ వ్యక్తి ఏ నేరానికి పాల్పడినా నిర్దోషి అని కాదు.

'కృశ్చెవ్ లైడ్'లో నేను 2005లో అందుబాటులో ఉన్న అన్ని "పునరావాస" పత్రాల గురించి చర్చించాను. వాటిలో ఏ ఒక్కటి కూడా "పునరావాసం పొందిన" వ్యక్తి నిర్దోషి అని చెప్పడానికి ఆధారాలు లేవు. అప్పటి నుండి నా మాస్కో సహోద్యోగి వ్లాదిమిర్ ఎల్. బొబ్రోవ్, నేనూ అనేక ఇతర "పునరావాస" నివేదికలను పరిశీలించాము. వాటిలో ఏదీ "పునరావాసం

పొందిన" వ్యక్తి వాస్తవానికి అతను లేదా ఆమె దోషిగా నిర్ధారించబడిన నేరానికి నిర్దోషి అని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవు.

"పునరావాసం" అంటే సోవియట్ నాయకత్వం, అంటే కృశ్చెవ్ , తరువాత గోర్బచేవ్, రాజకీయ కారణాల వల్ల ఆ వ్యక్తిని నిర్దోషిగా ప్రకటించాలని నిర్ణయించుకున్నారు. "రాజకీయ కారణాలు," జోసెఫ్ స్టాలిస్‌పై దాడి చేయడం మరియు స్టాలిస్ కాలంలో సోషలిస్ట్ సోవియట్ యూనియస్ కమ్యూనిజం వైపు చేసిన పురోగతిని అప్రతిష్టపాలు చేయడం.

1961 అక్టోబర్‌లో జరిగిన 22 వ పార్టీ మహాసభలో కృశ్చెవ్ మనుషులు స్టాలిస్‌పై మరింత దారుణమైన దాడులను ప్రారంభించారు. ఈ మహాసభలో మరోసారి, స్టాలిస్‌పై చేసిన ఆరోపణలు అబద్ధం. అమాయకంగా అణచివేయబడ్డారని వారు పేర్కొన్న వ్యక్తులు నిజంగా దోషులని నిరూపించే డాక్యుమెంటరీ ఆధారాలు వారి వద్ద ఉన్నాయి., వారు ఉద్దేశపూర్వకంగా దాని గురించి అబద్ధం చెప్పారు.

ఉదాహరణకు: కృశ్చెవ్ యొక్క KGB (రాజ్య భద్రతా కమిటీ) ఛైర్మస్ అలెగ్జాండర్ షెలెపిస్, "తుఖాచెవ్స్కీ వ్యవహారం"లో నిందితులలో ఒకరైన కొమందర్మ్ (మేజర్ జనరల్) యోనా యాకిర్ నుండి స్టాలిస్‌కు ఒక లేఖను చదివాడు. యాకిర్ తన విధేయతపైన ప్రమాణం చేసే ఒక భాగాన్ని మాత్రమే షెలెపిస్ చదివాడు. యాకిర్ తన రాజద్రోహాన్ని, నమ్మక ద్రోహాన్ని సుదీర్ఘంగా అంగీకరించే విభాగాన్ని అతను విస్మరించాడు. నా సహచరులూ, నేనూ యాకిర్ లేఖ మొత్తం పాఠాన్ని అనువదించాము. దాని ప్రతిరూపాన్ని మా పుస్తకం ట్రాట్స్కీ అండ్ ది మిలిటరీ కాన్స్పిరసీ లోని ఐదవ అధ్యాయంలో పునరుత్పత్తి చేశాము.

1962లో (CPSU) సోవియట్ యూనియస్ కమ్యూనిస్టు పార్టీ చరిత్రకారుల సమావేశంలో, కృశ్చెవ్ "రహస్య ప్రసంగం"ను రూపొందించిన కృశ్చెవ్ మనుషులలో ఒకరు, పార్టీ చరిత్రకారులకు పార్టీ ఆర్కైవ్‌లను యాక్సెస్ చేయడానికి అనుమతి లేదని చెప్పాడు. కృశ్చెవ్ అతని మనుషులు స్టాలిస్ గురించి అబద్ధాలు చెబుతున్నారని ఆ ఆర్కైవ్‌లలోని ఆధారాలు రుజువు చేస్తున్నాయి కాబట్టి అవి వారికి ఎందుకు అందుబాటులో లేవో నేడు మనకు ఎందుకో తెలుసు.

22 వ మహాసభ తర్వాత, కృశ్చెవ్ మరియు అతని మనుషులు స్టాలిస్‌పై చేసిన నేరాలకు ఆయనే(స్టాలినే) కారణమని రుజువు కోసం ఆర్కైవ్‌లను శోధించమని "ష్వెర్నిక్ కమిషన్" అనే ప్రత్యేక కమిషన్‌ను ఆదేశించాడు. కానీ ష్వెర్నిక్ కమిషన్ అలాంటి ఆధారాలను కనుగొనలేకపోయింది. వాస్తవానికి, వారు దీనికి విరుద్ధంగా కొన్ని ఆధారాలను కనుగొన్నారు, ఉదాహరణకు, మార్షల్ తుఖాచెవ్స్కీ జపనీస్ జనరల్ స్టాఫ్‌తో కుట్ర పన్నారనే సాక్ష్యం! వాటిలో ఒకటి. ఈ కమిషన్ నివేదికలు (USSR) సోవియట్ యూనియన్ శకం ముగిసిన తర్వాత 1994-95 వరకు ప్రచురించబడలేదు.

ఇక్కడ ఒక ఆసక్తికరమైన విషయం ఉంది. ఇరవై సంవత్సరాల క్రితం యేల్ యూనివర్సిటీ ప్రెస్ తన “అన్నల్స్ ఆఫ్ కమ్యూనిజం” సిరీస్‌లో “ష్వెర్నిక్ కమిషన్” నివేదికల అనువాదాన్ని ప్రచురిస్తున్నట్లు ప్రకటించింది. కానీ ఈ పుస్తకం ఎప్పుడూ ప్రచురించబడలేదు. (ఎందుకు)కారణమేమిటి ?

నేను యేల్ యూనివర్సిటీ ప్రెస్‌కి రాసి అడిగాను. వాళ్ళు ఎప్పుడూ నాకు సమాధానం చెప్పలేదు. కానీ ఎందుకో నేను ఊహించగలను. ష్వెర్నిక్ కమిషన్ స్టాలిస్‌కు వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలను అంటే అపవాదు వాదనలు మరియు మద్దతు లేని వాదనలు కాదు, కానీ నిజమైన ఆధారాలను కనుగొనలేకపోయింది, అందుకే యేల్ ఈ పుస్తకాన్ని ప్రచురించలేదు.

అయినప్పటికీ కృశ్చెవ్ , అతని పరిశోధకులకు అన్ని పత్రాలు, అన్ని ప్రాసిక్యూషన్లు మరియు విచారణల రికార్డులు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ వారు స్టాలిస్ చేసిన ఒక్క నేరానికి సంబంధించిన వాస్తవ ఆధారాలను కనుగొనలేకపోయారు. మరి యేల్ అలాంటి పుస్తకాన్ని ఎందుకు ప్రచురిస్తుంది?

1962-1964 కాలంలో, కృశ్చెవ్ అధికారంలో ఉన్న చివరి సంవత్సరాల్లో, స్టాలిస్‌పై మరిన్ని నేరాలు మోపుతూ అనేక పుస్తకాలు, కథనాలు ప్రచురించబడ్డాయి. చాలా మందికి "పునరావాసం కల్పించబడింది." అక్టోబర్ 1964 కేంద్ర కమిటీ సమావేశంలో క్రుష్చెవ్‌ను తన

పదవి నుండి తొలగించిన తర్వాత, పునరావాసాలు, స్టాలిస్‌పై దాడులు దాదాపుగా ఆగిపోయాయి.

స్టాలిస్‌పై కృశ్చెవ్ చేసిన దాడులలో భాగంగా ప్రచురించడానికి ఉద్దేశించిన కొన్ని పుస్తకాలు చాలా ఆలస్యంగా పూర్తయ్యాయి, ప్రచురించబడలేదు. అలాంటి ఒక పుస్తకం రోయ్ మెద్వెదేవ్ రాసిన లెట్ హిస్టరీ జడ్జ్. దీనిని పశ్చిమ దేశాలకు అక్రమంగా రవాణా చేసి, ప్రధాన ప్రచురణకర్తలు అనేక భాషలలో ప్రచురించారు. ఇది కూడా అబద్ధాలతో నిండి ఉంది, స్టాలిస్‌పై చేసిన ఆరోపణలకు ప్రాథమిక మూల ఆధారాలు లేవు. సంక్షిప్తంగా, సత్యంపై ఆసక్తి ఉన్నవారికి ఇది పనికిరానిది. కానీ ఇది కమ్యూనిస్ట్ వ్యతిరేకులకు, నిజాయితీ లేని మరియు/లేదా అసమర్థులైన నకిలీ పండితులకు, ట్రాట్స్కీయిస్టులకు చాలా విలువైనదిగా నిరూపించబడింది, వీరందరూ 60 సంవత్సరాల తరువాత కూడా దీనిని ఉదహరిస్తూనే ఉన్నారు.

మార్చి 1985లో మిఖాయిల్ గోర్బచేవ్ (CPSU) సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. గోర్బచేవ్, యాకోవ్లెవ్ వెంటనే కృశ్చెవ్ అబద్ధాలు, అపవాదుల ప్రచారాన్ని కూడా అధిగమించే స్థాయిలో.స్టాలిస్‌పై దాడులను పునఃప్రారంభించారు,

ఈ రోజు మనకు పూర్వ సోవియట్ ఆర్కైవ్‌ల నుండి అపారమైన సాక్ష్యాధారాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సామాగ్రిని జాగ్రత్తగా అధ్యయనం చేస్తే, కృశ్చెవ్ శకం మరియు గోర్బచేవ్ / యాకోవ్లెవ్ శకం స్టాలిస్‌పై చేసిన "నేరాలు" అన్నీ అబద్ధమని తెలుస్తుంది - వాటిలో ప్రతి ఒక్కటి! దీని అర్థం స్టాలిస్ కాలంలో సోవియట్ యూనియన్ యొక్క ప్రధాన స్రవంతి, విద్యా చరిత్ర, అలాగే ట్రాట్స్కీయిస్టుల, సోషల్-డెమొక్రాట్ల, అరాచకవాదుల, ఇతర కమ్యూనిస్ట్ వ్యతిరేకుల పుస్తకాలు, వ్యాసాలు అన్నీ అసత్యాలపై సరళమైన భాషలో చెప్పాలంటే అబద్ధాలపై ఆధారపడి ఉన్నాయి.

స్టాలిస్‌పై మోపిన ఆరోపణలు తప్పని నేను, నా సహచరులు నిరూపించిన కొన్ని ఉదాహరణలు ఈ దిగువన ఉన్నాయి:

* స్టాలిస్ జనవరి 1948లో సోవియట్ యూదు థియేటర్ డైరెక్టర్ సోలమస్ మిఖోయెల్స్‌ను హత్య చేయలేదు. ఇది(స్టాలిస్ హత్య చేశాడానే ఆరోపణ) అబద్ధం, దీనికి ముడి నకిలీలు(ఫోర్జరీలు) మద్దతు ఇస్తున్నాయి. మాస్కోకు చెందిన నా సహ రచయిత వ్లాదిమిర్ ఎల్. బొబ్రోవ్ మరియు నేను మా పుస్తకం స్టాలిస్ ఎక్స్‌నోరేటెడ్‌లో దీనిని ప్రదర్శించాము. సోలమస్ మిఖోయెల్స్ మరణ వాస్తవాలను తనిఖీ చేయడం(Stalin Exonerated. Fact-Checking the Death of Solomon Mikhoels.)

* మార్షల్ తుఖాచెవ్స్కీ మరియు జూస్ 1937లో విచారణ జరిపి, దోషులుగా నిర్ధారించి, ఉరితీయబడిన ఉన్నత స్థాయి సైనిక కమాండర్లు అందరూ దోషులుగా నిర్ధారించబడ్డారు. వారిపై భారీ మొత్తంలో ఆధారాలు ఉన్నాయి. అదనంగా, వారి విచారణ యొక్క పూర్తి ట్రాన్స్క్రిప్ట్ 2018లో ఆస్లైస్‌లో ప్రచురించబడింది. మా పుస్తకం, ట్రాట్స్కీ అండ్ ది మిలిటరీ కాన్స్పిరసీ, ఆధారాలను చర్చిస్తుంది మరియు ఈ ట్రయల్ ట్రాన్స్క్రిప్ట్ యొక్క ఏకైక పూర్తి అనువాదాన్ని కలిగి ఉంది.

* సైనిక కుట్రదారులు అలెక్సీ రైకోవ్, నికోలాయ్ బుఖారిస్ ,అంతగా ప్రసిద్ధి చెందని ఇతరులతో సహా మితవాద మరియు ట్రాట్స్కీయిస్ట్ ప్రతిపక్షవాదులతో పొత్తు పెట్టుకున్నారు. వారు లియోస్ ట్రాట్స్కీతో కూడా కలిసి నేరుగా కుట్ర పన్నారు.

* డిసెంబర్ 1922 నుండి మార్చి 1923 వరకు స్టాలిస్‌ను విమర్శించే, ట్రాట్స్కీని ప్రశంసించే "లెనిస్ నిబంధన" అని తప్పుగా పిలువబడే వ్యాసాలను లెనిస్ వ్రాయలేదు. ఈ వ్యాసాలను స్టాలిస్‌ను కించపరచడానికి ట్రాట్స్కీఉపయోగించాడు, తరువాత కృశ్చెవ్ "రహస్య ప్రసంగం"లో దీనిని ఉపయోగించాడు. దీనిని రష్యస్ చరిత్రకారుడు వాలెంటిస్ సఖారోవ్ కనుగొన్నాడు, అతను 1990లలో లెనిస్ ఆర్కైవ్‌లోని అసలు పత్రాలకు పాక్షిక ప్రాప్యతను పొందాడు. రష్యస్ భాషలో అతని 700 పేజీల పుస్తకం, లెనిస్స్ 'పొలిటికల్ టెస్టమెంట్', నా పుస్తకం ది ఫ్రాడ్ ఆఫ్ ది 'టెస్టమెంట్ ఆఫ్ లెనిస్'కి ఆధారం.

* ప్రాథమిక వనరుల అధ్యయనం ప్రకారం, "కాటిస్ మారణహోమం" అని పిలువబడే సంఘటనలలో సోవియట్ యూనియస్ పోలిష్ ఖైదీలను కాల్చి చంపలేదని తెలుస్తుంది.

ఆధారాల కోసం, నా పుస్తకం ది మిస్టరీ ఆఫ్ ది కాటిస్ మారణహోమం. ది ఎవిడెన్స్, ది సొల్యూషన్ .(The Mystery of the Katyn Massacre. The Evidence, the Solution). చూడండి. సోవియట్ నేరాన్ని స్థాపించే గోర్బచేవ్ రూపొందించిన పత్రాలు నకిలీవి, వాటిలో కొన్ని కృశ్చెవ్ కాలం నుండి ఉద్భవించాయి.

* 1937-1938 నాటి "గ్రేట్ టెర్రర్" అని పిలవబడేది - రష్యాలో "యెజోవ్‌షినా" లేదా "యెజోవ్ చెడు సమయం" అని మరింత ఖచ్చితంగా పిలుస్తారు - NKVD అధిపతి ("కమిషనర్") నికోలాయ్ యెజోవ్ చేసిన చాలా మంది అమాయక వ్యక్తుల హత్యకు సంబంధించినది. నా పుస్తకం (Yezhov vs Stalin. The Truth About Mass Repressions and the So-Called ‘Great Terror’ in the USSR.) యెజోవ్ వర్సెస్ స్టాలిన్ ది ట్రూత్ అబౌట్ మాస్ రిప్రెషన్స్ అండ్ ది సో-కాల్డ్ 'గ్రేట్ టెర్రర్' ఇన్ ది USSR లో నేను ఎత్తి చూపినట్లుగా ఆధారాలు ఇదే చూపిస్తున్నాయి.. "గ్రేట్ టెర్రర్" అనే పదాన్ని ఈ హత్యలను ఆదేశించింది స్టాలిన్ అనే తన వాదనకు మద్దతు ఇవ్వడానికి కమ్యూనిస్ట్ వ్యతిరేక ప్రచారకర్త, బ్రిటిష్ ఇంటెలిజెన్స్ ఏజెంట్ రాబర్ట్ కాంక్వెస్ట్ సృష్టించాడు , అతని భారీ పుస్తకంలో ఎటువంటి ఆధారాలు లేవు.

NKVD నిజమైన తిరుగుబాటులతో పోరాడుతోందని భావించిన స్టాలిన్‌నూ, పొలిట్‌బ్యూరోను యెజోవ్ మోసం చేశాడు. యెజోవ్ అమాయక ప్రజలను హత్య చేస్తున్నాడని స్టాలిన్, ఇతరులు కనుగొన్నప్పుడు, యెజోవ్‌ను, అతని అనుచరులను అరెస్టు చేశారు. యెజోవ్‌తో సహా వారిలో చాలా మందిని విచారించి, దోషులుగా నిర్ధారించి, 1940 జనవరి, ఫిబ్రవరిలో ఉరితీశారు.

* 1932-33 నాటి కరువు వ్యవసాయాన్ని సమష్టిగా సృష్టించడం ద్వారా సృష్టించబడలేదు. ఉక్రేనియన్ జాతీయవాదులు మరియు అనేక మంది ఇతరులు చెప్పుకుంటున్నట్లుగా, "ఉక్రెయిన్‌ను శిక్షించడానికి" స్టాలిన్ ఉద్దేశపూర్వకంగా దీనిని సృష్టించాడు. "హోలోడోమోర్" లేదా "మానవ నిర్మిత కరువు" అనే మొత్తం భావన ఒక మోసం. దానికి ఎటువంటి ఆధారాలు ఎప్పుడూ లేవు.

కరువుకు, కొన్ని ప్రాంతాలలో వరదలు, మరికొన్ని ప్రాంతాలలో కరువు, కాటుక తెగులు మరియు స్మట్ వంటి మొక్కలకు వచ్చే చీడలు మరియు కీటకాలు మరియు ఎలుకల దాడి వంటి సహజ కారణాలు ఉన్నాయి. సోవియట్ నాయకత్వం కరువు పరిధిని కనుగొన్న తర్వాత, సోవియట్ ప్రభుత్వం దేశంలోని ప్రభావిత ప్రాంతాలకు విస్తృత సహాయం అందించింది. దీని వలన మరణాలు, ఆకలి కారణంగానూ, అనారోగ్యంతోనూ సంఖ్య తగ్గిపోయిన బలహీనమైన రైతాంగం 1933లో మంచి పంటను తెచ్చి కరువును అంతం చేయగలిగింది.

ఉక్రేనియస్ జాతీయవాదులు తప్పుగా చెపుతున్నట్లుగా, ఈ కరువు ఉక్రేనియస్ (SSR) సోవియట్ సోషలిస్టు రిపబ్లిక్‌కి మాత్రమే పరిమితం కాలేదు. ఇది రష్యాలోని ప్రాంతాలను, ముఖ్యంగా కజకిస్తాస్ ప్రాంతాలను ప్రభావితం చేసింది. దీనిపైన, సోవియట్ వ్యవసాయంపైనా సాధారణంగా ఉత్తమ పరిశోధన వెస్ట్ వర్జీనియా విశ్వవిద్యాలయానికి చెందిన మార్క్ టౌగర్ చేశారు. నా పుస్తకం “బ్లడ్ లైస్”లోని రెండు అధ్యాయాలలో మరియు నా పుస్తకం “స్టాలిస్ వెయిటింగ్ ఫర్ ... ది ట్రూత్”లోని మొదటి అధ్యాయంలో టౌగర్ పరిశోధనను సంగ్రహించాను.

* లియోస్ ట్రాట్స్కీ నిజంగా కొమింటర్న్‌లో తీవ్రమైన కుట్రను చేశాడు. ఈ కుట్రలో కొమింటర్న్ మాజీ నాయకుడు ఒసిప్ ప్యాట్నిట్స్కీ, హంగేరియస్ కమ్యూనిస్ట్ నాయకుడు బేలా కుస్, ప్రముఖ జర్మస్ కమ్యూనిస్ట్ హాస్స్ న్యూమాస్,ఇంకా అనేక మంది ఇతరులు ఉన్నారు. మేము మా పుస్తకం ట్రాట్స్కీస్ కొమింటర్న్ కుట్రలో(Trotsky’s Comintern Conspiracy.) ఆధారాలను అధ్యయనం చేసి అనువదించాము.

నా తాజా పుస్తకం ట్రాట్స్కీ కి అత్యంత సన్నిహితుడు, రాజకీయ మిత్రులలో ఒకడైన క్రిస్టియస్ రాకోవ్స్కీ గురించి. రాకోవ్స్కీ నిజానికి జపాస్‌కు ట్రాట్స్కీ ఏజెంట్, మరియు జపనీస్ గూఢచారి.

* 1937 ఏప్రిల్‌లో ట్రాట్స్కీ “డ్యూయీ కమిషస్”కు అబద్ధం చెప్పాడు. ఆ కమిషస్ విచారణలు నిర్వహించి, మొదటి రెండు మాస్కో విచారణల ద్వారా ట్రాట్స్కీ ని ఇరికించారని ప్రకటించింది, అయితే ఈ తీర్మానానికి మద్దతు ఇవ్వడానికి దాని దగ్గర ఎటువంటి ఆధారాలు

లేవు. ఇంకా చెప్పాలంటే, ట్రాట్స్కీ సిగ్గులేకుండా డ్యూయీ కమిషన్‌కు అబద్ధం చెప్పాడు. జనవరి 1980లో పరిశోధకులకు తెరవబడిన హార్వర్డ్ ట్రాట్స్కీ ఆర్కైవ్‌లోని పత్రాల నుండి మనం దీనిని నిరూపించగలం. నా చిన్న పుస్తకం ది ఫ్రాడ్ ఆఫ్ ది డ్యూయీ కమిషన్ చూడండి.

ట్రాట్స్కీ గురించి, అతని అబద్ధాలు, తప్పుడు రాతలను గురించి నేను ఇప్పుడు ఆరు పుస్తకాలు ప్రచురించాను ట్రాట్స్కీ స్టాలిస్ మరియు సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా కుట్రల నెట్‌వర్క్‌లో పాల్గొన్నాడని, ఏ కుట్రలోనైనా అబద్ధం ఒక ముఖ్యమైన వ్యూహమని మనం గుర్తుంచుకునే వరకు, ట్రాట్స్కీ నమ్మశక్యం కాని స్థాయిలో అబద్ధం చెప్పాడు.. నేటి ట్రాట్స్కీయిస్టులు, గతంలో ట్రాట్స్కీయిస్టుల మాదిరిగానే, మన దగ్గర ఉన్న ఆధారాలను విస్మరిస్తారు. స్టాలిస్ గురించిన అబద్ధాలకు కట్టుబడి ఉంటారు, ఎందుకంటే ఈ అబద్ధాలు ట్రాట్స్కీ ఆరాధనను కొనసాగిస్తాయి.

కృశ్చెవ్, అతని అనుచరులు స్టాలిస్‌పై మోపిన ఆరోపణలు అబద్ధమని తెలుసుకోవాల్సి వచ్చింది. అదేవిధంగా, కృశ్చెవ్ "రహస్య ప్రసంగం" విన్న చాలా మంది పార్టీ నాయకులకు కృశ్చెవ్ చెప్పిన వాటిలో కనీసం కొంతైనా అబద్ధమని తెలిసి ఉంటుంది. వారు మౌనంగా ఉండిపోయారు. కానీ యువతరం అతన్ని నమ్మింది. కృశ్చెవ్ శకం అబద్ధాలను యాకోవ్లెవ్ స్పష్టంగా నమ్మాడు. మిఖాయిల్ గోర్బచెవ్ కూడా అలాగే నమ్మాడు. గోర్బచెవ్ ఇలా వ్రాశాడు:

గోర్బచేవ్, అతని అనుచరులకు వారి "సంస్కరణలు" అని పిలవబడేవి సోవియట్ ప్రజలకు చాలా కష్టాలను కలిగిస్తాయని తెలుసు. వారు దానిని పట్టించుకోలేదు. 1990లో గోర్బచేవ్ ప్రావ్దాలో ఇలా వ్రాశాడు:

"... ప్రస్తుత తరాలు, గతం నుండి నేర్చుకుంటూ, వర్తమాన వాస్తవాలను సరిగ్గా అంచనా వేస్తూ, ఈ మార్గంలో మనకు ఎదురుచూస్తున్న అద్భుతమైన రాజకీయ, ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రధాన ఇబ్బందులతో సహా ప్రతిదీ ఇంకా ముందు కాలంలో ఉందని తెలిసినప్పటికీ ప్రాథమికంగా కొత్త సామాజిక-చారిత్రక పరిష్కారానికి బాధ్యత వహించే శక్తిని కలిగి ఉండడంతో నేను ప్రేరణ పొందాను."

విటాలీ ఇవనోవిచ్ వొరోట్నికోవ్ ఒక ఉన్నత పార్టీ అధికారి, చివరికి మంత్రుల మండలి ఛైర్మన్, ఆ తర్వాత సుప్రీం సోవియట్ ప్రెసిడియం ఛైర్మన్. గోర్బచేవ్ చర్యల గురించి వొరోట్నికోవ్ ఈ క్రింది విధంగా రాశాడు:

"పెరెస్ట్రోయికా ప్రధాన హీరో, M.S. గోర్బచేవ్, 1992 మధ్యకాలం నుండి తన ఇంటర్వ్యూలలో, తాను మొత్తం "ప్రజాస్వామ్య విప్లవం" [GF అని పిలవబడేది] ను మొదటి నుంచీ ప్లాస్ చేశానని, కానీ దానిని దాచిపెట్టానని ధైర్యంగా, సిగ్గు లేకుండా ప్రకటించాడు ... లేకపోతే, అతను ప్రకటిస్తున్నాడు, "నేను అప్పుడు తుది లక్ష్యాన్ని ప్రకటించి ఉంటే, నేను తప్పనిసరిగా పడగొట్టబడేవాడిని." అటువంటి ప్రకటనలు చేయడానికి ఒకరి దేశం, దాని ప్రజల పట్ల ఎలాంటి క్రూరమైన ద్వేషాన్ని కలిగి ఉండాలి?"

ఫిలిప్ డెనిసోవిచ్ బాబ్కోవ్ ఒక సోవియట్ జనరల్, KGB ఉన్నత అధికారి కూడా. బాబ్కోవ్ ఇలా వ్రాశాడు:

" దేశ జీవితంలో ఎలాంటి తిరుగుబాటు జరుగుతుందో అర్థం చేసుకోలేనంత అమాయకుడిగా గోర్బచేవ్ ఉన్నాడా? కాదు... పెరెస్ట్రోయికా ప్రారంభం నుండే, ప్రతిదీ ఆలోచనాత్మకంగానూ, తొందరపడకుండానూ జరిగింది. వారు వెంటనే తమ అంతిమ లక్ష్యాన్ని, సోషలిస్ట్ వ్యవస్థను (పెట్టుబడిదారీ) వ్యవస్థతో భర్తీ చేయడం, కమ్యూనిస్ట్ పార్టీని రద్దు చేయడం అని ముందే ప్రకటించినట్లయితే, ఇది ఎలాంటి ప్రజా ఆగ్రహానికి దారితీస్తుందో ఊహించడం కష్టం " అని మా నాయకులు బాగా అర్థం చేసుకున్నారు.

గోర్బచేవ్ అగ్ర సహాయకులలో ఒకరైన చరిత్రకారుడు అనటోలి సెర్జీవిచ్ చెర్న్యావ్, గోర్బచేవ్ విధానాలకు మద్దతు ఇచ్చాడు. అయినప్పటికీ అవి ఎంత వినాశకరమైనవో అతను గుర్తించాడు. నవంబర్ 15, 1990 తేదీ కింద తన ప్రచురించబడిన డైరీలో, చెర్న్యావ్ ఈ క్రింది విధంగా వ్రాశాడు:

“... మీరు ప్రజలను దాని కోసం సాకులు వెతకమని బలవంతం చేయలేరు, ఎందుకంటే స్టాలిన్ సమిష్టికరణ , భయంకరమైన విపత్తు జరిగిన 5-6 సంవత్సరాల తర్వాత

కూడా (మరియు ఇది పెరెస్ట్రోయికాకు సమానమైన సమయం) "జీవితం మెరుగుపడింది, జీవితం మరింత ఆనందంగా మారింది" (స్టాలిస్). నేను దీన్ని స్వయంగా గుర్తుంచుకున్నాను. నేను దానిని నా కళ్ళతో చూశాను. ప్రజలు అడుగుతారు: 100 రెట్లు ఎక్కువ వనరులతో ఇప్పుడు ఇది ఎందుకు జరగలేదు ... గందరగోళం లేకుండా మునుపటి వ్యవస్థను నాశనం చేయడం అసాధ్యం అని చెప్పడం సరైనది. కానీ ప్రజలు 70 సంవత్సరాల నేరస్ విధానానికి మూల్యం చెల్లించుకోవాలనుకోరు. 21వ శతాబ్దం చివరిలో నాగరిక దేశంగా మారడానికి, మనం ఆకలి, పతనం, దుర్మార్గం, నేరం మరియు ఇతర ఉచ్చులలో పడడం ద్వారా ఎందుకు వెళ్ళాలో వారికి ఎప్పటికీ అర్థం కాదు.

సమష్టీకరణ గురించి చెర్న్యాఏవ్ తప్పుగా చెప్పాడు. సమష్టీకరణ అనేది "ఒక విపత్తు" అని ఆయన అంటున్నాడు. అయినప్పటికీ తదుపరి వాక్యంలో అది ఏదో ఒకవిధంగా ఉన్నత జీవన ప్రమాణాలకు దారితీసిందని ఆయన అంగీకరించాడు. కాబట్టి "విపత్తు" ఎక్కడ ఉంది? సముదాయీకరణ తప్పనిసరి అని ప్రొఫెసర్ టాగర్ నిరూపించాడు. వాస్తవానికి, శతాబ్దాలుగా రష్యాను నాశనం చేసిన వరస కరువులకు సముదాయీకరణ ముగింపు పలికింది.

"ఆకలి, పతనం, దుర్మార్గం, నేరం" మొదలైనవి వంద సంవత్సరాలు కొనసాగుతాయని చెర్న్యాయేవ్ ప్రవచించారని దయచేసి గమనించండి! గోర్బచేవ్, యాకోవ్లెవ్, వారి అనుచరులు తమ పిల్లలను, మనవళ్లను, మనవరాళ్లను "ఆకలి, పతనం, దుర్మార్గం, నేరం!" అని స్పృహతోనే ప్రమాదం లోకి నెట్టారు.

గోర్బచేవ్, యాకోవ్లెవ్ లకు వారి "సంస్కరణలు" అంటే సోవియట్ యూనియన్‌ను పెట్టుబడిదారీ విధానంగా మార్చడం అనీ, (USSR) సోవియట్ యూనియన్ యొక్క సమష్టిగా సృష్టించబడిన సంపదను ప్రైవేటీకరించడం అనీ, వాస్తవంగా దానిని పలుకుబడిగల వ్యక్తులకు ఇవ్వడం అని తెలుసు. ఇది సోవియట్ కార్మిక వర్గానికి తీవ్ర కష్టాలను కలిగిస్తుందని వారికి తెలుసు. అయినప్పటికీ వారు దానిని చేశారు!

కానీ వాళ్ళు అలా ఎందుకు చేశారు? స్టాలిస్ కాలం గురించి క్రుశ్చెవ్ చెప్పిన అబద్ధాలను వాళ్ళు నమ్మారు. వాళ్ళు వాటిని నమ్మామని చెప్పారని, ఆ నమ్మకం ప్రకారం

నడుచుకున్నారని మనకు తెలుసు. దోపిడీ పెట్టుబడిదారీ విధానానికి తిరిగి రావడాన్ని, అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని తిరస్కరించడాన్ని సమర్థించుకోవడానికి, యాకోవ్లెవ్ మాటల్లో చెప్పాలంటే, "జర్మన్ నాజీయిజం, ఇటాలియన్ ఫాసిజం, స్పానిష్ ఫ్రాంకోయిజం లేదా పోల్-పోటిజంతో సమానమైన దృగ్విషయం" వంటి స్టాలిన్ గురించిన అబద్ధాలు, ఉపయోగించబడ్డాయి.

అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమం ఫాసిజం కంటే "ఒక నేరపూరిత సంస్థ" అని భావించిన వ్యక్తులు లెనిన్, స్టాలిన్‌ల పార్టీకి నాయకత్వం ఎలా అయ్యారు? ఈ ప్రశ్నకు సమాధానంలో కొంత భాగం ఏమిటంటే వారు కృశ్చెవ్‌ను నమ్మారు. కృశ్చెవ్ పార్టీ నాయకుడు. ఆయన 1938 నుండి పొలిట్‌బ్యూరోలో ఉన్నారు. బహుశా - ఎవరూ దీనిపై పరిశోధించలేదు కాబట్టి ఇది మనకు ఖచ్చితంగా తెలియదు - కృశ్చెవ్ పార్టీలో అత్యంత శక్తివంతమైన ఏకైక కూటమి అయిన, నిజంగా సోవియట్ యూనియన్‌ను వారి స్వంత ప్రాంతాల నుండి నడిపిస్తున్న పార్టీ (మొదటి) ప్రధమ కార్యదర్శులతో సంబంధం పెట్టుకోవడంలో ఇబ్బంది పడ్డాడు.

కానీ, ఈ వ్యక్తులు కృశ్చెవ్ అబద్ధాలను ఎందుకు నమ్మారు? వ్యక్తిగత కెరీరిజం కూడా ఒక పాత్ర పోషించి ఉండాలి. అదనంగా వారు పార్టీ నాయకత్వాన్ని నమ్మడం, నాయకత్వం నిర్దేశించిన విధానాలను అనుసరించడం అలవాటు చేసుకున్నారు. వారు స్టాలిన్ హయాంలో అలాగే చేశారు. కృశ్చెవ్ హయాంలో కూడా అలాగే కొనసాగించారు.

వారు జాతీయంగా మరియు అంతర్జాతీయంగా కృశ్చెవ్ రాజకీయ పంథా, స్టాలిన్ మద్దతు ఇచ్చిన విధానాల నుండి తీవ్రంగా వైదొలిగిన విధానాల పట్ల సానుభూతి కలిగి ఉండాలి, బహుశా బాగా తెలిసినవి: సోషలిస్ట్ విప్లవానికి ఏకైక మార్గంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా హింసాత్మక విప్లవాన్ని వదిలివేయడం; పెట్టుబడిదారీ దేశాలతో "శాంతియుత సహజీవనం" విధానం, తరువాత "యూరోకమ్యూనిజం" అని పిలువబడే దానికి దారితీసింది. విప్లవాత్మక మార్పుకు ముఖ్యమైన ఏజెంట్‌గా కార్మిక వర్గాన్ని తిరస్కరించడం, ఎన్నికల రాజకీయాలను స్వీకరించడం. దీని ఫలితంగా ఈ ఇతర వర్గాలను

కార్మిక వర్గంతో ఏకం చేయడానికి బదులుగా ఇతర వర్గాలతో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏర్పడింది.

ఆ సమయంలో చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం అర్థం చేసుకున్న ఈ తేడాలు, ఇతర తేడాలను, "సైనో-సోవియట్ వివాదం" పత్రాలలో వివరించబడ్డాయి. అవన్నీ "మార్క్సిటు మావో" వెబ్‌సైట్‌లో ఆంగ్లంలో ఆస్‌లైస్‌లో అందుబాటులో ఉన్నాయి.

కృశ్చెవ్ అంతర్జాతీయ కమ్యూనిస్ట్ ఉద్యమాన్ని ఎలా మోసం చేస్తున్నాడో చైనా కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు గుర్తించడం ప్రారంభించారు. కానీ కృశ్చెవ్ స్టాలిస్ గురించి అబద్ధం చెబుతున్నాడని వారికి తెలియదు. సోవియట్ ఆర్కైవ్‌ల నుండి నేడు మన దగ్గర ఉన్న ఆధారాలు వారి వద్ద లేవు. కృశ్చెవ్ స్టాలిస్ గురించి అబద్ధం చెబుతున్నాడని (CCP) చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి తెలిసి ఉంటే, సోషలిస్ట్ చైనా చరిత్ర భిన్నంగా అభివృద్ధి చెంది ఉండేది.

* * * * *

సోవియట్ యూనియస్ ఆర్థిక సమస్యల వల్ల కాదు, అమెరికాతో సైనిక పోటీని తట్టుకోలేకపోవడం వల్ల కాదు, సోవియట్ యూనియస్ జనాభా దానిని అంతం చేయాలని కోరుకున్నందున కూడా కాదు. అది లోపలి నుండే నాశనం చేయబడింది. కాలక్రమేణా కమ్యూనిజంగా అభివృద్ధి చెందుతున్న సోషలిజం అనే లెనిస్, స్టాలిస్ ల లక్ష్యం నైతికంగా తప్పు అని గోర్బచేవ్ నాయకత్వం నమ్మింది. జోసెఫ్ స్టాలిస్ గురించీ, "స్టాలిస్ కాలం" గురించీ అబద్ధాల ఆధారంగా వారు దానిని విశ్వసించారు.

దివంగత రష్యస్ చరిత్రకారుడు అలెగ్జాండర్ ఓస్ట్రోవ్స్కి దీనిని ఇలా పేర్కొన్నాడు:

USSR పై ప్రచ్ఛన్న యుద్ధంలో USA గెలిచిందని జార్జ్ బుష్, మరికొందరు అమెరికస్ రాజకీయ నాయకులు చేసిన ప్రకటనలపై A.N. యాకోవ్లెవ్ తన జ్ఞాపకాలలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. మాజీ సోవియట్ నాయకుడి అభిప్రాయభేదానికి కారణం ఏమిటి? [సోవియట్ యూనియస్] ను ఓడించింది అమెరికన్లు కాదని, సోవియట్ నాయకులే తమ దేశాన్ని

అప్పగించారని తేలింది. వారు దానిని అప్పగించారు. అలా చేయడం వల్ల [అమెరికన్ నాయకులతో] తమకు (క్రెడిట్) గౌరవం వస్తుందని ఆశించారు.

వారు ప్రపంచంలోని పెట్టుబడిదారుల మాదిరిగానే ఉన్నారు, వారు కూడా దోపిడీని వదిలించుకోవడం "తప్పు" అని నమ్ముతారు. అది వారికి కూడా తప్పు.

గోర్బచేవ్, యాకోవ్లెవ్, మరియు యాకోవ్లెవ్ "మా సన్నిహిత స్నేహితులు, సారూప్యత కలిగిన వ్యక్తుల అతి చిన్న సర్కిల్ " అని పిలిచిన, "ఊహాత్మకం కాని నిజమైన సంస్కర్తల సమూహం" స్టాలిస్‌పై దాడి చేయడానికి ఒక ప్రణాళికను రూపొందించారు. వారు స్టాలిస్ మరియు సోవియట్ చరిత్ర యొక్క స్టాలిస్ యుగం గురించి అబద్ధాలతో నిండిన వేలాది వ్యాసాలు ,పుస్తకాలను ప్రచురించడం ద్వారా ఈ ప్రణాళికను అమలు చేశారు. స్టాలిస్ యుగం, సోవియట్ చరిత్ర, ప్రపంచ కమ్యూనిస్ట్ ఉద్యమ చరిత్ర యొక్క వీరోచిత కాలం, దాని, ప్రపంచాన్ని కుదిపే గొప్ప విజయాల యుగం.

సోవియట్ ప్రజల శ్రమతో సమిష్టిగా ఉత్పత్తి చేయబడిన సంపదను ప్రైవేట్ ఆస్తిగా మార్చడం ద్వారా సోవియట్ సోషలిజాన్ని బహిరంగ, దోపిడీ పెట్టుబడిదారీ విధానంగా మార్చడాన్ని సమర్థించుకోవడానికి వారు ఇలా చేశారు. దీని ద్వారా డజన్ల కొద్దీ బిలియనీర్లు, లక్షాధికారులు సృష్టించబడ్డారు. దీని వలన దశాబ్దాల పేదరికం, నిరుద్యోగం పెరిగి సోవియట్ కార్మికుల ఆయుర్దాయం తగ్గింది.

దీనిని ప్రపంచ చరిత్రలోనే అత్యంత గొప్ప దోపిడీగా పిలుస్తారు. "చరిత్రలో అత్యంత గొప్ప దొంగతనం" అనే పదాన్ని USSR లో సమిష్టిగా సృష్టించబడిన, గతంలో సమిష్టిగా యాజమాన్యంలోని రాజ్య ఆస్తి "ప్రైవేటీకరణ"ను వివరించడానికి ఉపయోగించారు.

సోవియట్ యూనియన్ ను, సోషలిజాన్ని నాశనం చేసింది USA లేదా NATO కాదు, కమ్యూనిస్ట్ పార్టీ నాయకత్వం.

* * * * *

ఈ ద్రోహ చరిత్ర నుండి మనం ఏమి నేర్చుకోవాలి?

* జోసెఫ్ స్టాలిస్ పై వచ్చిన అన్ని నేరాల ఆరోపణలను, మూలం ఎంత అధికారికమైనదిగా కనిపించినా, ప్రాథమిక మూల ఆధారాల ద్వారా అవి మద్దతు ఇవ్వబడకపోతే మనం తిరస్కరించాలి.

కృశ్చెవ్ మరియు అతని మనుషులు, తరువాత గోర్బచేవ్, యాకోవ్లెవ్ మరియు వారి మనుషులు, కేవలం పునరావృతం ద్వారా లక్షలాది మందిని ఉనికిలో లేని "స్టాలిస్ నేరాల" గురించి ఒప్పించగలిగారు. అలాంటి నేరాలకు సంబంధించిన ఆధారాలు వారి వద్ద లేవు.

నేను దశాబ్దాలుగా పూర్వ సోవియట్ ఆర్కైవ్‌ల నుండి పత్రాలను అధ్యయనం చేస్తున్నాను. జోసెఫ్ స్టాలిస్ చేసిన ఒక్క నేరానికి సంబంధించిన ఆధారాలు కూడా నాకు ఇంకా దొరకలేదు. ఇది అద్భుతంగా ఉందని నేను భావిస్తున్నాను! ఇది కమ్యూనిస్ట్ ఉద్యమం యొక్క నైతికతకు, నైతిక ఔన్నత్యానికి నివాళి.

నేను "స్టాలినిస్ట్"ని కాదని మీకు హామీ ఇవ్వగలను. అది ఏదైనా సరే. స్టాలిస్‌పై నాకు దొరికిన నేరాల ఆరోపణలన్నింటినీ నేను పరిశీలిస్తూనే ఉన్నాను. స్టాలిస్ వాస్తవానికి ఏదైనా నేరం చేశాడని నాకు ఆధారాలు దొరికితే, నేను దానిని ప్రచురిస్తానని మీకు హామీ ఇస్తున్నాను.

మనకు తెలియనివి చాలా ఉన్నాయి.

* కృశ్చెవ్ తన యవ్వనంలో లెనిస్-స్టాలిస్ తరహా నిజాయితీగల బోల్షెవిక్ నుండి స్టాలిస్ మరియు సోవియట్ చరిత్ర గురించి అంత పెద్ద స్థాయిలో అబద్ధాలు చెప్పే మరియు తప్పులు చెప్పే వ్యక్తిగా ఎలా మారాడు - అనుకుందాం? సోవియట్ యూనియస్ లోపల అతనిని మార్చిన ప్రక్రియ

* గోర్బచేవ్, యాకోవ్లెవ్ వంటి క్రూరమైన కమ్యూనిస్ట్ వ్యతిరేకులు (CPSU) సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి ఎలా ఎదిగారు?

*** భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా కమ్యూనిస్ట్ పార్టీలు ఎలా నిరోధించగలవు?**

ఇవి తీవ్రమైన, కీలకమైన ప్రశ్నలు. వాటి గురించి ఆలోచించమని నేను మిమ్మల్ని వదిలివేస్తున్నాను. మీ సమయం నా కోసం వెచ్చించినందుకు, మీరు చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు.

-సమాప్తం-

****

The Betrayal of the Communist Movement in the Soviet Union

Grover Furr 2025

Youtube link

Until the collapse of the Soviet Union, communists had always believed that the only way a socialist state could be destroyed was by hostile forces from the outside. Now we know that this was tragically wrong. The Soviet Union was destroyed by betrayal from within.

Uncovering the reasons for the collapse of the Soviet Union is the most important question confronting Marxists, socialists, and communists today. This is the subject of my talk. I begin with the regime of Mikhail Gorbachev.

By the time that Gorbachev came to power as First Secretary of the CPSU in 1985 he had already decided to put an end to socialism in the Soviet Union. Few people know this. So I begin by quoting an essay from the year 2000 by Aleksandr Yakovlev, Gorbachev's closest collaborator. In 1985, immediately upon becoming First Secretary, Gorbachev chose Yakovlev to head the Propaganda Section of the Central Committee of the Communist Party of the Soviet Union. Thereafter Yakovlev became a Secretary of the Central Committee, then member of the Politburo, then senior advisor to the President.

Yakovlev wrote a preface to the Russian-language edition of the *Black Book of Communism*. I assume everyone here knows that this book, originally published in France in 1999, is a large collection of lies and slander against the international communist movement. It has been translated into many languages.

This is how Yakovlev described the conspiracy to do away with the USSR and Soviet socialism:

After the 20th Congress, in an ultra-narrow circle of our closest friends and like-minded people, we often discussed the problems of democratization of the country and society. We chose a method as simple as a sledgehammer to propagate the "ideas" of the late Lenin. It was necessary to clearly, succinctly, and distinctly, isolate the phenomenon of Bolshevism, separating it from the Marxism of the last century. That is why we tirelessly talked about the "genius" of late Lenin, about the need to

return to Lenin's “plan for building socialism” through cooperation, through state capitalism, and so on.

